క్లుప్తంగా

దామగట్లలో ఇంటింటి ప్రచారం



దామగట్లలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని దామగట్ల గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బైరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ ఏసురత్నం, గ్రామ నాయకులతో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు గ్రామంలోని బీసీ కాలనీలో ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాయ మాటలు నమ్మొద్దు



సంకిరేణిపల్లె ఇంటింటి ప్రచారంలో డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి, పుల్యాల నాగిరెడ్డి

పగిద్యాల: టీడీపీ నాయకుల మాయ మాటలు నమ్మొద్దని, కుటుంబానికి మేలు జరిగిందా లేదా ఆలోచించి రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేయాలని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ బైరెడ్డి శివారెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని సంకిరేణిపల్లె, ఎం.ఎస్. ఘణపురం గ్రామ పంచాయతీలలో ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. అధికార కాంక్షతో చంద్రబాబు అమలుకు సాధ్యం కాని హామీలను ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పుల్యాల నాగిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌లు యర్రం ప్రభాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి, నాగేశేనారెడ్డి, భూషిరెడ్డి, భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో విస్తృత ప్రచారం



వెంకటాపురంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఆత్మకూరు: మండలంలోని వెంకటాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు ఇన్‌చార్జ్ బాలేశ్వర్‌రెడ్డి, గ్రామ నాయకులు సుధారాణి, రమణారెడ్డి, బోసాని రామచంద్రారెడ్డి మాట్లాడుతూ శ్రీశైలంలో ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కుందూరు జయరామిరెడ్డి, ప్రకాష్‌రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, సుధాకర్, ఏసన్న, రసూల్, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కురుకుందలో ఎన్నికల ప్రచారం

మండలంలోని కురుకుంద, వడ్ల రామాపురం గ్రామాల్లో శనివారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి తెలిపారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి



వెంకటేశ్వర్లు (ఫైల్)

కొత్తపల్లి: మండలంలోని సింగరాజు పల్లె గ్రామానికి చెందిన తుట్టిపోగు వెంకటేశ్వర్లు శుక్రవారం(73) ఉదయం గ్రామ శివారుల్లోని చెరువుకుంటలో పూడికతీత పనులు చేస్తుండగా ఛాతిలో నొప్పి రావడంతో అక్కడికక్కడే కుప్పకూలాడు. గమనించిన తోటి కూలీలు ఆటోలో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తర లించారు. వైద్యులు చికిత్స నిర్వహిస్తుండగా చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న శిల్పా కార్తీక్‌రెడ్డి

ఆత్మకూరు: పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులు జె.శ్రీనివాసరెడ్డి, జయకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని 3వ వార్డు టీడీపీ పార్టీకి చెందిన వరప్రసాద్, హరికృష్ణతో పాటు 20 కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి శిల్పా కార్తీక్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, మనోహర్, రాకేష్, విజయ్, సంతోష్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



ఈ వృద్ధురాలి పేరు ఫక్రున్‌బీ. ఈమెది నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం. ఈమెకు వృద్ధాప్య పింఛన్ వస్తుంది. వలంటీర్ ద్వారా పింఛన్ ఇవ్వకుండా ఆపేయడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లే స్థితిలో లేని ఆమె ఆవేదన వర్ణనాతీతం. గత నెల గ్రామంలోని సచివాలయం వద్దకు వెళ్లి పింఛన్ తెచ్చుకుంది. ఈనెల బ్యాంక్‌కు వెళ్లి పింఛన్ తీసుకోవాలని చెప్పడంతో ఇతరుల సాయంతో 8 కిలోమీటర్ల దూరంలోని నందికొట్కూరు స్టేట్ బ్యాంక్‌కు వచ్చి పింఛన్ తీసుకుంది. వలంటీర్లు ప్రతి నెలా మా ఇళ్లకు వచ్చి పింఛన్ ఇచ్చేవాళ్లు.. ఏ దిక్కూ లేని మాకు జగనే దిక్కయ్యాడు. మంచి చేయడం చేతకాక పోయినా చేసేవాళ్లను చెడగొట్టడం పనికిమాలిన పని అని చంద్రబాబుపై ఆగ్రహం వ్యక్తం చేసింది.



ఈమె వితంతువు వేల్పుల అంకమ్మ. దామగట్ల గ్రామం. మండుటెండలో బ్యాంక్‌ల చుట్టూ మూడు రోజుల నుంచి తిరుగుతున్నా, మా లాంటి పేదళ్లను ఇబ్బంది పెట్టేందుకు నిబంధనలను పెడుతున్నారు. పింఛన్ తీసుకోవాలంటే మళ్లీ ఎదురుచూపులు తప్పడంలేదు. గత నెలలో పింఛన్ తీసుకునేందుకు సచివాలయానికి వెళ్లా. ఈ నెల బ్యాంకు వద్దకు మళ్లీ మళ్లీ తిరగాల్సి వస్తుంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థ వల్ల వేకువజామునే తలుపు తట్టి పింఛన్ అందించడంతో ఐదేళ్లు ఎలాంటి దిగులు లేకుండా ఉండేది.

పండుటాకుల అగచాట్లు

- పింఛన్‌కోసం బ్యాంకుల వద్ద పడిగాపులు
- చార్జీలు పెట్టుకొని బ్యాంకుల వద్దకు పరుగులు
- చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్న అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు



ఆత్మకూరు ఎస్‌బీఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ వద్ద ఇబ్బందులు పడుతున్న వృద్ధులు

నందికొట్కూరు/జూపాడుబంగ్లా: మే నెలకు సంబంధించిన పింఛన్లను డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాల్లో జమ చేయగా.. వాటిని డ్రా చేసుకునేందుకు లబ్ధిదారులు అగచాట్లు పడుతున్నారు. నందికొట్కూరులోని స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా, జూపాడుబంగ్లా, పారుమంచాలలో ఉన్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులు, మండల కేంద్రంలోని బ్యాంకులు, బ్యాంకు సర్వీసు కేంద్రాల వద్ద అవ్వాతాతలు, అక్కాచెల్లెమ్మలు తిండీతిప్పలు మానుకొని పింఛన్ సొమ్ముకోసం పగిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొంది. చార్జీలు పెట్టుకొని ఇళ్లవద్ద పనులు వదులుకొని బ్యాంకుల వద్దకు వెళ్తే బ్యాంకు ఖాతాల్లో జమ అయిన పింఛన్ సొమ్మును తీసుకునేందుకు గంటలు తరబడి నిరీక్షించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొంత మంది పింఛన్‌దారుల బ్యాంకు ఖాతా, ఆధార్ లింకప్ కాకపోవడంతో ఖాతాల్లో డబ్బులు పడలేదని బ్యాంకు వారు చెబుతుండటంతో పింఛన్ డబ్బులు అందక ఆవేదనతో చంద్రబాబుచేసిన పనికమాలిన పనికి ఆయనకు నానా శాపనార్థాలు పెడుతూ ఇంటిదారి పట్టుతున్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలన వరకు వలంటీర్ల ద్వారా తెల్లవారకముందే ఇళ్లవద్దకు వచ్చి నిద్రలేపి మరీ పింఛన్ డబ్బులు చేతిలో పెట్టేవారని చెబుతున్నారు. చంద్రబాబు పాలనలో ఇలాగే తమను సతాయించడంతో గత ఎన్నికల్లో ఆయనకు తగిన శాస్తి జరిగినా సిగ్గురాలేదని పేర్కొంటున్నారు. మళ్లీ తమను కష్టపెడితే తమ ఉసురు ఊరికేపోదంటూ నిందిస్తున్నారు.

25,872 మందికి బ్యాంకు ఖాతాల్లో జమ..

నియోజకవర్గం వ్యాప్తంగా 34,254 పింఛన్లు మంజూరు కాగా అందులో 8,382 మంది దివ్యాంగులు, మంచానికి పరిమితమైన వారికి మాత్రమే సచివాలయ ఉద్యోగులు ఇళ్లవద్దకు వెళ్లి పింఛను సొమ్ము అందజేశారు. మిగిలిన 25,872 మంది పింఛన్ దారుల సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. జూపాడుబంగ్లా మండలంలో 4,974 పింఛన్‌దారులుండగా వారిలో 1,133 పింఛన్‌దారులకు ఇళ్లవద్దకు వెళ్లి పింఛన్ సొమ్ము అందజేయగా మిగిలిన 3,841మందికి బ్యాంకుఖాతాల్లో జమచేశారు.

పింఛన్‌దారులకు తప్పని ఇక్కట్లు...

ఆత్మకూరు: పట్టణంలో పింఛన్‌దారులు రెండో రోజూ శుక్రవారం ఇబ్బందులు పడ్డారు. పలువురు పింఛన్‌దారులు బ్యాంకు వద్ద గంటల తరబడి ఎదురుచూశారు. తీరా పింఛన్ రాకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు.

అంతా అయోమయంగా ఉంది



ఇంటికి వచ్చి పింఛన్ అందించిన వారికే ఓటు వేస్తాం. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా మా ఇంటికి పింఛన్ అందించాడు. తిరిగి వలంటీర్ల ద్వారా పింఛన్లు అందిస్తే బాగుంటుంది. బ్యాంకు వద్దకు వెళ్లి బ్యాంకు ఖాతాను చెక్ చేస్తే ఒకరు పింఛన్ వచ్చిందంటారు, మరొకరు ఆధార్ కార్డు లింక్ కాలేదని చెబుతున్నారు. అంతా అయోమయంగా ఉంది. –సయ్యద్‌ముబారక్, ఆత్మకూరు

మా శాపం చంద్రబాబుకు తగులుతుంది



ప్రతి నెల నెలా జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ల ద్వారా తెల్లవారకముందే ఇంటి వద్దకు పింఛన్ పంపించేవాడు. చంద్రబాబు నాయుడు కడుపునొప్పితో ఇళ్లవద్దకు పింఛన్ వద్దని ఎన్నికల అధికారులకు చెప్పడంతో కష్టాలు మొదలయ్యాయి. మాబోటి ముసలోళ్లను కష్టపెడితే మాశాపం తగలకపోదు. నేను రూ.20ల చార్జీ పెట్టుకొని 80బన్నూరు నుంచి జూపాడుబంగ్లాలోని బ్యాంకు వద్దకు వచ్చాను. మండే ఎండలకు తిండీతిప్పల్లేక ఇబ్బందిపడుతున్నాం. – సుబ్బరాయుడుగౌడు, 80బన్నూరు

జ్వరంతో బ్యాంకు వద్దకు వచ్చా



నాకు రెండు రోజుల నుంచి జ్వరం వస్తుంది. డాక్టర్ దగ్గరకు వెళ్లి చూపించుకుందామంటే చేతిలో చిల్లిగవ్వలేదు. నీరసంగా ఉన్నా మంచంలోంచి లేచి రూ.20లు పెట్టి ఆటోలో ఇంటి నుంచి బ్యాంకు వద్దకు చేరుకున్నాను. ప్రతి నెల నెలా ఇంటివద్దకు పింఛన్ తెచ్చివ్వడం చాలా బాగుండేది. చంద్రబాబుచేసిన తప్పుడు పనికి ఎంత కష్టపడాల్సి వస్తుందో చూడు. మా ఉసురుఊరికే పోదు.. చంద్రబాబు నాశనమైపోతాడు. – వెంకటస్వామి, కాసానగర్

మళ్లీ జగన్‌కే ఓటు వేస్తాం..



ఎన్నికల కారణంగా పింఛన్లను వలంటీర్లు ఇంటికి తెచ్చి ఇవ్వడం లేదు. జగనన్న ప్రభుత్వం రాకుండా వేరే ప్రభుత్వం వస్తే పింఛన్లు వలంటీర్ల ద్వారా కాకుండా బ్యాంకుల ద్వారా ఇస్తే డబ్బు తీసుకునే లోపే చచ్చిపోతామేమో. అందుకే మళ్లీ జగనన్న రావాలి.. ఆయనకు ఓటు వేసి గెలిపించి ఇంటికే వలంటీర్ పింఛన్ అందజేస్తారని ఆశపడుచున్నాం. సైకిల్‌కు ఓటు వేస్తే జగనన్న నవరత్నాలు పేదల ఇళ్లలో రాలవు. ఫ్యాన్‌కు ఓటు వేస్తే మా భవిష్యత్తులో మరింత మార్పు వస్తుందని ఆశిస్తున్నాం. – మండ్ల నాగమ్మ, శ్రీశైలం

బుడ్డా.. ఇదేనా నీ సంస్కృతి?

- ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- రేగడగూడూరు, అబ్దుల్లాపురం గ్రామాల్లో ఎమ్మెల్యే రోడ్‌షో
- నీరాజనం పలికిన గ్రామస్తులు



రేగడగూడూరులో ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

వెలుగోడు: మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి తనపై దుర్భాషలాడుతూ ప్రచారంలో చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమని, ఇదేనా నీ సంస్కృతి అని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం రేగడగూడూరు, అబ్దుల్లాపురం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలసి రోడ్‌షో నిర్వహించి ఎన్నికల ప్రచారం చేశారు. ఎమ్మెల్యే రోడ్‌షోకు ఆయా గ్రామాల్లో ప్రజలు నీరాజనం పలికారు. రేగడగూడురు గ్రామంలో స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికారు. పురవీధుల వెంట రోడ్‌షో నిర్వహించి గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు.

బుడ్డా నామినేషన్‌కు జనం రాకపోవడంతో..

తన నామినేషన్ కార్యక్రమానికి ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారని ఎమ్మెల్యే శిల్పా అన్నారు. బుడ్డా నామినేషన్‌కు జనం రాకపోవడంతో తనను, తన కుమారుడిని తిట్టడమే పనిగా పెట్టుకున్నాడన్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు తనను కలచివేశాయన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఎవరు ఏంటో ప్రజలే నిర్ణయిస్తారన్నారు. కోట్లాది రూపాయలతో మండలంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, ఆసుపత్రులు, వివిధ అభివృద్ధి చేపట్టింది బుడ్డాకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే సొంత గ్రామంలో అభివృద్ధి జరగలేదా? వేల్పనూరులో సంక్షేమ పథకాలు అందలేదని నిరూపిస్తే ఎమ్మెల్యే పోటీ నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు.

ముస్లిం రిజర్వేషన్ల రద్దుపై టీడీపీ నేతలు ఎందుకు ప్రశ్నించడంలేదు

వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ఈ రోజు ముస్లింల పిల్లలు ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా చెప్పారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రధాని మోదీ అంటున్నాడని, అలాంటి మోదీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ నేతలు ముస్లిం రిజర్వేషన్లపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. కేంద్రం ఎన్ఆర్‌సీ అంశాన్ని తెరపైకి తెచ్చినప్పుడు రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా స్పందించింది తానేనని, తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించినట్లు గుర్తు చేశారు. చంద్రబాబు కూటమి 2014 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. మళ్లీ వీళ్లు మోసం చేసేందుకు సూపర్ సిక్స్ అంటున్నాడన్నారు. కూటమి మాయ మాటలు నమ్మొద్దని సూచించారు.

అన్నా..వ్యక్తిగత దూషణలు వద్దు: బుడ్డా శేషారెడ్డి

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి వ్యక్తిగత దూషణలకు పాల్పడటం సరికాదని ఆయన సోదరుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి అన్నారు. ఇటీవల బుడ్డా రాజశేఖరరెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. రేపు జరుగబోయే ఎన్నికల్లో ఎవరి క్యారెక్టర్ ఏంటన్నది ప్రజలే నిర్ణయిస్తారన్నారు. సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకే శిల్పా చక్రపాణిరెడ్డి, పోచా బ్రహ్మానందరెడ్డిలకు మద్దతుగా నిలిచానన్నారు. జగనన్న ప్రభుత్వంలో ఐదేళ్ల సంక్షేమ పథకాలు పొందామా లేదా అన్నది ప్రతి ఒక్కరూ ఆత్మపరిశీలన చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నాయకులు నందిరెడ్డిగారి రామిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ వంగాల వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఓటు అడుగుతున్నాం

- భయంతోనే కూటమిగా ఎన్నికల్లోకి టీడీపీ
- రాష్ట్ర శాప్‌చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్



మద్దూరులో మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి. చిత్రంలో డాక్టర్ దారా సుధీర్

పాములపాడు: సీఎం జగనన్న పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని, మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఓటు అడుగుతున్నామని రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. శుక్రవారం మండలంలోని వాడాల, మద్దూరు, వేంపెంట, బానకచెర్ల, బానుముక్కల, యర్రగూడూరు, పాములపాడు గ్రామ పంచాయతీల్లో మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, వైఎస్సార్‌సీపీ నాయకుడు చంద్రమౌళితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కోసం ప్రతి నెలా సంక్షేమ పథకాలతో పండుగ తెచ్చాడన్నారు. 14 సంవత్సరాల పాలనలో ప్రజలకు మంచి చేయని వ్యక్తి నారా చంద్రబాబునాయుడని విమర్శించారు. మోసం, అబద్ధం చంద్రబాబు నైజమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము లేక, కేవలం అధికారం దాహంతో బీజేపీ, జనసేన పార్టీలతో కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వస్తున్నాడని అన్నారు. ప్రజలందరూ ఐదేళ్ల పాలనను గమనించి ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దారా సుధీర్, ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జగనన్న పాలన మెచ్చి రాజకీయాల్లోకి వచ్చా

ప్రపంచంలో ఎక్కడా లేని విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులతో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన మెచ్చి రాజకీయాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్ అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల ఆధునీకరణ చేపట్టి నాణ్యమైన విద్యనందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని, ఫ్యాన్ గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.

చెప్పిందే చేస్తాడు..చేసేదే చెప్తాడు

రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిందే చేస్తాడని, చేసేదే చెప్తాడని మాజీ ఎమ్మెల్యే లబ్బివెంకటస్వామి అన్నారు. జగనన్న మీద ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అన్నారు. నిత్యం ప్రజల గురించి తపన పడే నాయకుడని కొనియాడారు.

వైఎస్సార్‌సీపీకి కంచుకోట పాములపాడు

పాములపాడు మండలం వైఎస్సార్‌సీపీకి కంచుకోట అని ఆ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఐజయ్య తనయుడు చంద్రమౌళి అన్నారు. 2014, 2019 ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ ఇచ్చారని, ఇప్పుడు అతకు మించి మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌ను ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి ఈ నెల 13న ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకుడు విజయసింహారెడ్డి, చౌడయ్య, నాగరాజు, కోట్ల నాగేశ్వరరెడ్డి, శీలారెడ్డి, గడ్డం క్రిష్టారెడ్డి, జబ్బార్, బాల సుబ్బారెడ్డి, మహానందిరెడ్డి, రమణారెడ్డి, చలమారెడ్డి, ఓబన్న, స్వామిదాసు, బాలునాయక్, పుల్లయ్య, బాలీశ్వరరెడ్డి, కమలాకర్, ముర్తుజావలి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీలను ఆదుకుంటున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ



మాట్లాడుతున్న అహమ్మద్ హుసేన్

మహానంది : మైనార్టీలను ఆదుకుంటున్న ఏకైక పార్టీ వైఎస్సార్‌సీపీ అని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహమ్మద్ హుసేన్, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ పరిశీలకుడు డీఎస్ హబీబుల్లా అన్నారు. శుక్రవారం బండిఆత్మకూరు మండలం కడమలకాల్వలో ముస్లి మైనార్టీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటున్న బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీని ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సెక్యులర్ పార్టీ వైఎస్సార్‌సీపీ, సెక్యులర్ నాయకుడు శిల్పా చక్రపాణిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అభివృద్ధికి పట్టం కట్టండి



ప్రచారం నిర్వహిస్తున్న డాక్టర్ లతారెడ్డి

నందికొట్కూరు: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ సతీమణి డాక్టర్ లతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3, 24, 25 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి కొనసాగాలంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి రాష్ట్ర ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, కౌన్సిలర్లు చాంద్‌బాషా, కృష్ణ, అశోక్, రవూఫ్, లాలు, వైఎస్సార్‌సీపీ నాయకులు జబ్బార్, డాక్టర్ రఫి, వెంకటేశ్వర్లు, శివప్రసాద్, రవీంద్రారెడ్డి, రజినీకుమార్‌రెడ్డి, శ్రీకాంత్, ఉపేంద్రారెడ్డి, రమేష్, అబ్దుల్లా, కుర్వ శ్రీను, విజ్జి, కోకిల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాబువన్నీ బూటకపు హామీలే



శ్రీశైలంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

శ్రీశైలంటెంపుల్: చంద్రబాబు ఇచ్చే హామీలన్నీ బూటకపు హామీలేనని, వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎం ఏ రజాక్ తెలిపారు. శుక్రవారం శ్రీశైలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బూత్‌ల వారీగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మొత్తం 10 బూత్‌లలో ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డికి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు టీఎండి.రఫి, ప్రభావతి, పార్వతమ్మ, లక్ష్మీదేవి, కోటమ్మ, సవమ్మ, విష్ణు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే ప్రజా సంక్షేమం



80బన్నూరు గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



తరిగోపులలో ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాలు మద్దికుంట రేణుకమ్మ, ఎంపీటీసీ సుజాతమ్మ , నాయకులు

జూపాడుబంగ్లా: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అవినీతి, అక్రమాలకు తావులేని ప్రజాసంక్షేమం సాధ్యమవుతుందని ఎంపీపీ సువర్ణమ్మ, వైఎస్సార్సీపీ నాయకులు ఎల్లారెడ్డి, మహిళా నాయకురాలు మద్దికుంట రేణుకమ్మ, ఎంపీటీసీ సుజాతమ్మ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మండలంలోని 80బన్నూరు, తరిగోపుల గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఫయాజ్, సాంబ, నాగిరెడ్డి, రమణారెడ్డి, బాలు, శ్రీనినవాసులు రజక, రాజు, ఖాదర్‌బాషా, 108 శ్రీను, మహేశ్వరరెడ్డి, సీమోను, రామిరెడ్డి, వెంకటేష్, ఎల్లయ్య, తెలుగు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సున్నిపెంటలో వైఎస్సార్‌సీపీ నాయకుల ప్రచారం



లింగాలగట్టు బోయ క్యాంప్‌లో ప్రచారం

శ్రీశైలంప్రాజెక్ట్: మండలకేంద్రమైన సున్నిపెంటలో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం కన్యకాపరమేశ్వరి దేవాలయం, శ్రీరామలయం పరిధిలో ప్రచారం చేపట్టారు. వంగా తిలోత్తమరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టుపెట్టి 'ఫ్యాను' గుర్తుకు రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రచారంలో బూత్‌కన్వీనర్ దమయంతి, గృహసారథులు దాసు, ఆటోమల్లి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, నాయకులు భరత్ రెడ్డి, మేరి, అంబేద్కర్ ఇండియా మిషన్ రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ జి.శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు. లింగాలగట్టు గ్రామంలో అక్కడి నాయకులు మీనిగ చెన్నయ్య ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నల్లబోతుల శ్రీను, నాయకులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలి



ప్రచారం చేస్తున్న శిల్పా భాగ్యలక్ష్మి

వెలుగోడు: సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే రావాలంటే ప్రతి ఒక్కరూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సతీమణి భాగ్యలక్ష్మి కోరారు. శుక్రవారం పట్టణంలోని సీపీ నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి,ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు

వైఎస్సార్‌సీపీలో చేరిక

పట్టణంలోని 101వ బూత్ పరిధిలోని టీడీపీ నాయకులు వినాయక్, జబివుల్లా, షహిన్‌షాలు మండల ఇన్‌చార్జ్ రాఘవరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో సర్పంచ్ జయపాల్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, మండల కార్యదర్శి కే. రామ్మోహన్ రెడ్డి, షంషీర్ అలీ, అంకన్న, ఖాదర్‌వలి, రంగయ్య, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

మంచి చేసిన మావయ్యను మరోసారి ఆశీర్వదించండి



ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా మాన్వితారెడ్డి



ప్రచారం చేస్తున్న సర్పంచ్ నాగమణి, నాయకులు

మహానంది: శ్రీశైలం నియోజకవర్గంలో ప్రజలకు మంచి చేసిన మా మావయ్య ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని మరోసారి ఆశీర్వదించండని శిల్పా చక్రపాణి రెడ్డి కోడలు శిల్పా మాన్వితారెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బండిఆత్మకూరు మండలం శింగవరం గ్రామంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి శిల్పా చక్రపాణిరెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శింగవరం నాయకులు లింగాల సుబ్బయ్య, లింగాల బూరుగయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వెంగళరెడ్డిపేట గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి బంధువులు శిల్పా శ్రీవాణి, శిల్పా హరిత శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. గ్రామ సర్పంచ్ పల్లె నాగమణి, నాయకులు పల్లె సోమశేఖర్‌రెడ్డి, పల్లె ఆదిలక్ష్మీరెడ్డి, అంబటి సురేష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, బాలీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఫేర్‌వెల్‌డే

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలంప్రాజెక్ట్ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బుచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని విద్యాభ్యాసాన్ని కొనసాగించాలన్నారు. భవిష్యత్‌లో జరుగబోయే పరీక్షలకు సిద్ధంగా ఉండి ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.